క్లుప్తంగా

ఘనంగా మట్టల ఆదివారం



మట్టల ఆదివారం ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

పార్వతీపురం టౌన్: పార్వతీపురంలోని లూథరన్, ఆర్‌పీఎం చర్చిల పాస్టర్లు, భక్తుల ఆధ్వర్యంలో మట్టల ఆదివారాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే వందలాది మంది భక్తులు యేసు శిలువను మట్టలతో పాటు భక్తిగీతాలు ఆలపిస్తూ చర్చిల చుట్టూ ఊరేగించారు. అనంతరం చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. భక్తులు పెద్దసంఖ్యలో రావడం చర్చి ప్రాంగణాలు కిక్కిరిశాయి. యేసు ప్రభువు జెరూసలెం పట్టణంలో ప్రప్రథమంగా ప్రవేశించినప్పుడు అక్కడి ప్రజలు యేసు ప్రభువును పెద్దఎత్తున వివిధ రకాల మట్టలతో (చెట్ల కొమ్మలతో) ఘనంగా స్వాగతించారు. దీనినే క్రైస్తవులు మట్టల ఆదివారం పండగగా ఆచరిస్తారని పాస్టర్లు తెలిపారు. ఈ పండగను గుడ్ ఫ్రైడేకు ముందు వచ్చే ఆదివారం జరుపుకుంటారని, ఈ వారాన్ని పరిశుద్ధ వారంగా పరిగణిస్తారని చెప్పారు.

ముగిసిన గీతా మహాయజ్ఞం



శ్రీకృష్ణ విశ్వశాంతి కల్యాణంలో పాల్గొన్న దంపతులు

పార్వతీపురం: మండలంలోని చినబొండపల్లి గ్రామంలో శ్రీజగన్మాత ఈశ్వరీ మహదేవీ పీఠంలో గీతా మహాయజ్ఞం ఆదివారం ముగిసింది. ఈ మేరకు ముగింపు సందర్భంగా కృష్ణ విశ్వశాంతి కల్యాణాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీకృష్ణ విశ్వశాంతి గీతా మహాయజ్ఞంలో భాగంగా గడిచిన 40 రోజులుగా గీతా పారాయణం చేస్తూ తాత్పర్యాలను వివరించారు. పీఠాధిపతులు సద్గురు శ్రీనివాస స్వాములు ఆధ్వర్యంలో ప్రతిరోజూ భగవద్గీతలోని 18 అధ్యాయాలను పారాయణం చేసి ప్రతి శ్లోకానికి హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీతాయజ్ఞం చేయడంవల్ల విశ్వశాంతి, సమాజశాంతి కలుగుతుందన్నారు. కార్యక్రమంలో పలువురు ఋత్వికులు, భక్తులు అధికంగా పాల్గొన్నారు. ముగింపు సందర్భంగా భారీ అన్నసమారాధన నిర్వహించారు.

సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా

పాలకొండ: ప్రశాంత ఎన్నికల నిర్వహణే లక్ష్యంగా డివిజన్‌లోని సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక గ్రామాలపై ఎన్నికల యంత్రాంగం దృష్టి సారించింది. ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో అలజడులు సృష్టించేందుకు ప్రయత్నించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ జీవీ కృష్ణారావు తెలిపారు. మండలంలోని సమస్యాత్మక గ్రామమైన టీడీ పారాపురం పోలింగ్ స్టేషన్‌ను ఆదివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాలకొండ డివిజన్‌లో 31 సమస్యాత్మక, 12 అతి సమస్యాత్మక గ్రామాలను గుర్తించినట్లు చెప్పారు. ఆయా గ్రామాల్లో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామాల్లో నిఘా పెంచినట్లు చెప్పారు. గొడవలు సృష్టించాలని చూసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట సీఐ చంద్రమౌళి ఉన్నారు.

భామిని: ఆంధ్రా–ఒడిశా సరిహద్దు చెక్‌పోస్టు వద్ద బత్తిలి ఎస్సై చిట్టిపోలు ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఒడిశా నుంచి వచ్చిపోయే ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మద్యం, నగదు అక్రమ తరలింపుపై నిఘా పెట్టినట్లు చెప్పారు.

జీడి పిక్కల కొనుగోలు ప్రారంభం

గుమ్మలక్ష్మీపురం: మన్యంలో జీడి పిక్కల కొనుగోళ్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఇప్పుడిప్పుడే జీడి పిక్కల దిగుబడి వస్తోంది. వాటిని సేకరించే పనిలో జీడి రైతులు నిమగ్నమయ్యారు. ప్రస్తుతం కిలో జీడి పిక్కలను రూ.108లకు వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. పూత, పిందె బాగున్నా.. ఆశించిన దిగుబడి మాత్రం రాలేదని రైతులు వాపోతున్నారు.

కోడ్ అమలులో నిర్లక్ష్యం వద్దు

గరుగుబిల్లి: ఎన్నికల ప్రవర్తనా నియమావళి అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎంపీడీఓ పి.సూర్యనారాయణ అన్నారు. మండలంలోని కొత్తపల్లి, రావుపల్లి గ్రామాల్లో ఆదివారం ఎన్నికల సర్వైలెన్స్ సిబ్బందితో కలిసి పర్యటించారు. ఎన్నికల కోడ్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎక్కడైనా రాజకీయ పార్టీలకు సంబంధించిన పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలు ఉంటే వెంటనే తొలగించాలని గ్రామస్థాయి అధికారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ అమలులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

ఆధ్యాత్మిక ప్రచారం

భామిని: మండలంలోని సతివాడలో త్రైతసిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఆధ్యాత్మిక ప్రచారం చేపట్టారు. ఫాల్గుణ పౌర్ణమిని పురస్కరించుకుని నిర్వహించే హోళీ పండగ విశిష్టతను ప్రజలకు వివరించారు. హోళీ రోజు జల్లుకునే రంగులు మన గుణాలకు గుర్తింపుగా ఉంటాయన్నారు.

తిట్టుకున్న వాళ్లే పొత్తు పెట్టుకున్నారు..

- ఎంతమంది కలిసినా జగనన్నను ఆపలేరు
- డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర
- పాపయ్యవలసలో ఎన్నికల ప్రచారం



ప్రజలకు అభివాదం చేస్తున్న డిప్యూటీసీఎం రాజన్నదొర

మక్కువ: తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు గతంలో ఒకరిపై మరొకరు దుమ్మెత్తిపోసుకుని, ఇప్పుడు పొత్తుతో పోటీకి సిద్ధం కావడం సిగ్గు చేటని డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర అన్నారు. మండలంలోని కాశీపట్నం పంచాయతీ పాపయ్యవలసలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా గ్రామంలోని లలితా దుర్గాదేవి అమ్మవారిని మంత్రి రాజన్నదొర, తదితరులు దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం చూసి ఓట్లు వేయాలని కోరారు. ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు ప్రజలకు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి



లలితాదుర్గాదేవి అమ్మవారిని దర్శించుకుంటున్న మంత్రి రాజన్నదొర

ఐదేళ్ల పాలనలో రెండు సంవత్సరాలు కరోనామహమ్మారితో ప్రజలు ఇబ్బంది పడితే ఓ పక్క ప్రజలకు రక్షణగా ఉంటూ.. మరోపక్క నవరత్నాల పథకాలతో ప్రజలను ఆదుకున్నారని చెప్పారు. వైఎస్సార్‌సీపీ హయాంలో సాలూరు నియోజకవర్గాన్ని సుమారు 1200 కోట్ల రూపాయలతో అభి వృద్ధి చేసుకున్నామని తెలిపారు. సాగు, తాగునీరు, రోడ్లు, సచివాలయాలు, ఆర్‌బీకేలు, వైఎస్సార్ విలేజ్ క్లినిక్ భవనాలు, ఆస్పత్రులు, బ్రిడ్జిలు నిర్మించుకున్నామన్నారు. గతంలో చంద్రబాబునాయుడు పాలనలో ఎందుకు ఇంత అభివృద్ధి చేయలేకపోయారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ ఒక్కటై.. సీఎం జగన్ గెలుపును ఆపేందుకు కుయుక్తులు పన్నుతున్నారన్నారు. అయితే రానున్న ఎన్నికల్లో జగన్ మోహన్‌రెడ్డి మరోసారి సీఎం కావడం ఖాయమని జోష్యం చెప్పారు. అంతకుముందు గ్రామానికి చేరుకున్న రాజన్నదొర, తదితరులకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు మావుడి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు మావుడి రంగునాయుడు, డీసీసీబీ డైరెక్టర్ మావుడి తిరుపతినాయుడు, సర్పంచ్ చంద్రరావు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దండి శ్రీను, వైఎస్సార్‌సీపీ నాయుకులు పెంట సంజీవునాయుడు, కోట్ల నారాయణరావు, కొల్లి సత్యనారాయణ, అల్లు తిరుపతిరావు, చప్ప సూర్యనారాయణ, తేలు శ్రీరాములునాయుడు, గేదల వెంకటరమేష్, తదితరులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు వినియోగించుకోవాలి



పీహెచ్‌సీ ల్యాబ్‌లో రోగనిర్ధారణ పరీక్షలు చేస్తున్న టెక్నీషియన్

సీతానగరం: మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించడానికి, వ్యాధి నిర్ధారణకు అవసరమైన పరికరాలు, మందులు సిద్ధంగా ఉన్నందున ప్రజలు వినియోగించుకోవాలని డాక్టర్ బి.పావని, సీహెచ్ఓ ఎస్వీ రమణ కోరారు. ఈ మేరకు ఆదివారం వారు మాట్లాడుతూ పీహెచ్‌సీలో ల్యాబ్ నిర్వహించడానికి అవసరమైన పరికరాలు ప్రభుత్వం సమకూర్చడం వల్ల రోగులకు బహుళ ప్రయోజనాలు ఉన్నాయని, రోగ నిర్ధారణకు ప్రైవేట్ ల్యాబ్‌లకు వెళ్లవలసిన అవసరం లేదన్నారు. ఆరోగ్య సురక్ష పథకం ద్వారా గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించే సమయంలో స్పెషలిస్ట్ డాక్టర్ల సిఫారసు మేరకు స్థానికంగా ల్యాబ్ టెక్నీషియన్ ఇక్కడి ల్యాబ్‌లో 14 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తూ 15 రోజులకు అవసరమైన మందులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

ఎమ్మెల్యే జోగారావుకే మద్దతు

- కదిలివచ్చిన రెండు గ్రామాల కార్యకర్తలు



గాదెలవలస గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జోగారావు

పార్వతీపురంటౌన్: పార్వతీపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి రెండోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా వైఎస్సార్‌సీపీ టికెట్ పొందిన ఎమ్మెల్యే అలజంగి జోగారావుకు శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు పెద్ద ఎత్తున ప్రజలు మద్దతు తెలియజేస్తున్నారు. ఈ మేరకు సీతానగరం మండలంలోని గాదెలవలస, గుచ్చమి గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో పంచాయతీ పరిధిలో గల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, యువత అంతా ఎమ్మెల్యేను పార్వతీపురం క్యాంప్ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు చెప్పడంతో తమ పూర్తి మద్దతు తెలియజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మీరంతా సమష్టిగా పనిచేసి మళ్లీ మన అందరి నాయకుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ బొన్నాడ తిరుపతిరావు, రాష్ట్ర వైఎస్సార్‌సీపీ యువజన సెల్ కన్వీనర్ బొన్నడ శివ, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణంతో కష్టాలు దూరం

- రాకపోకల ఇబ్బందులు తొలగాయంటూ ప్రజల సంతోషం



పణుకు వలస జంక్షన్ నుంచి చినంకలాం గ్రామానికి వేసిన బీటీరోడ్డు



చినంకలాం జంక్షన్ నుంచి శివరాంపురం గ్రామానికి వేసిన బీటీరోడ్డు

సీతానగరం: మండలంలోని పలుగ్రామాలకు అనుసంధానంగా ఉన్న మట్టి రోడ్లను బీటీ రోడ్లుగా అభివృద్ధి చేయడంతో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తొలగాయని ఆయాగ్రామాల సర్పంచ్‌లు, ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నూతనంగా కృష్ణారాయపురంలో మక్కువ–అజ్జాడ ఎండీఆర్ రోడ్డు జంక్షన్ నుంచి అమ్మవారి గుడివరకూ బీటీరోడ్డు వేయడంతో దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న రహదారి సమస్య తీరిందని ప్రజలు చెబుతున్నారు. అలాగే సీతానగరం–బలిజిపేట మండలాల ప్రజల రాకపోకలకు అనుకూలంగా ఉండేవిధంగా గ్రావెల్ రోడ్లను బీటీరోడ్లుగా అభివృద్ధి చేసినట్లు తెలియజేశారు. ఈ నేపథ్యంలో బొబ్బిలి నుంచి కలవరాయి సీతానగరం మండలం గాదెలవలస మీదుగా పణుకువలస బీటీరోడ్డుకు అనుసంధానంగా ఉన్న బలిజిపేట మండలం శివరాంపురం వరకూ రూ.620 మీటర్ల గ్రావెల్ రోడ్డును రూ.65 లక్షల వ్యయంతో బీటీరోడ్డుగా నిర్మాణం చేయడంతో ఇబ్బందులు తీరాయనరి అన్నారు. అలాగే పణుకువలస జంక్షన్ నుంచి సీతానగరం మండలంలోని చినంకలాం గ్రామానికి 1270 మీటర్లు మెటల్ రోడ్డును అభివృద్ధి చేస్తూ రూ.1.07 కోట్లతో బీటీరోడ్డు పూర్తి చేసినట్లు స్థానికులు తెలిపారు. దశాబ్దాల కాలంగా రాకపోకలకు పడుతున్న ఇబ్బందులు తొలగించిన ప్రభుత్వానికి తామంతా అండగా ఉంటామని ఆయా గ్రామాల ప్రజలు స్పష్టం చేస్తున్నారు.

సమయపాలన తప్పనిసరి



రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ జగన్నాథరావు

గరుగుబిల్లి: వైద్య ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటించాలని డీఎంహెచ్ఓ డాక్టర్ బి.జగన్నాథరావు అన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీని ఆదివారం ఆయన సందర్శించారు. ఓపీ, ఐపీ, మందుల నిల్వలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. రోగులకు నిరంతరం అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలందించాలని సిబ్బందికి సూచించారు. గ్రామాల్లో ఫీవర్ సర్వేలు చేపట్టాలని, అవసరమైన చోట వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించాలని సూచించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట డాక్టర్ కేకే సాగర్‌వర్మ, తదితరులున్నారు.

నేటి నుంచి డోలోత్సవం

భామిని: మండలంలోని లివిరి గ్రామంలో వెలసిన గోపీనాథ రాధాకృష్ణ ఆలయంలో డోలోత్సవం నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివారం రాత్రి లివిరిలో మగా కాల్పి ఉత్సవాలు ప్రారంభించారు. నేటి నుంచి వచ్చే నెల 4 వరకు ఉత్సవాలు కొనసాగుతాయన్నారు. ఆలయాన్ని సుందరంగా అలంకరించారు. ఆలయానికి వెళ్లే మార్గంలో సింహద్వారాన్ని ఏర్పాటు చేశారు. ఆంధ్రా–ఒడిశా ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలిరానున్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.

కురుపాం: మండల కేంద్రంలోని శివ్వన్నపేట జగన్నాథస్వామి ఆలయ ఆవరణలో నేటి నుంచి డోలాయాత్ర నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. రెండు రోజుల పాటు నిర్వహించే ఈ ఉత్సవంలో భాగంగా జగన్నాథస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

రాష్ట్రంలో మళ్లీ జగనన్న సర్కారే

- ఐదేళ్లలో సంక్షేమపాలన అందించిన వైఎస్సార్‌సీపీ
- ఎమ్మెల్యే అలజంగి జోగారావు
- పార్వతీపురంలో మేమంతా సిద్ధం కార్యక్రమం



పార్వతీపురంటౌన్: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు

పార్వతీపురం టౌన్: రాష్ట్రంలో మళ్లీ ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టేది జగన్‌మోహన్‌రెడ్డేనని ఈ విషయంలో ఎటువంటి సందేహం లేదని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన పార్వతీపురం పురపాలక సంఘంలోని కొత్తవలస పరిధిలో గల 5, 6, 7, 8, 9 వార్డుల వైఎస్సార్‌సీపీ నాయకులతో మేమంతా సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం గడిచిన ఐదేళ్లలో సంక్షేమ పాలన అందిస్తూ అభివృద్ధిలో రాష్ట్రాన్ని పరుగులు పెట్టించిందన్నారు. పేదల సంక్షేమానికి సీఎం జగనన్న అగ్రతాంబూలం ఇవ్వడం వల్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోందన్నారు. పేదరికమే అర్హతగా పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపికచేసి వారి జీవన ప్రమాణాలలో పెనుమార్పులను సీఎం జగన్‌మోహన్ రెడ్డి తీసుకొచ్చారన్నారు. లక్షల కోట్ల రూపాయలు పేదల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమచేసి ప్రజల ఆదరాభిమానాలు జగనన్న పొందారని ప్రజలకు జగనన్న ఒక నమ్మకం, భరోసా అని చెప్పారు. పార్వతీపురం పట్టణంలో ఇప్పటివరకూ ఏ ప్రభుత్వం, ఏ ప్రజాప్రతినిధి చేయనంత అభివృద్ధిని తాను చేసి చూపించానన్నారు. రానున్న సాధారణ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి సీఎం జగనమోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు పార్వతీపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను మీరంతా ఆశీర్వదించి జగన్‌మోహన్‌రెడ్డి కి బహుమతిగా ఇచ్చి మన రాష్ట్రాన్ని, మన ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని, అందుకు మీ అందరి తోడ్పాటు అందించాలని ఎమ్మెల్యే పేరుపేరునా అభ్యర్థిస్తూ వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు.



సీతానగరం: అంటిపేటలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే జోగారావు

వైఎస్సార్‌సీపీలో చేరిన 200 కుటుంబాలు

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వైఎస్సార్‌సీపీలో చేరికలు జరుగుతున్నాయి. ఈ మేరకు పట్టణంలో టీడీపీ, బీజేపీకి చెందిన 200 కుటుంబాలు ఎమ్మెల్యే జోగారావు సమక్షంలో ఆదివారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగారావు వారందరికీ సాదరస్వాగతం పలుకుతూ తమ ప్రభుత్వం ఎప్పుడూ ప్రజల శ్రేయస్సు, వారి అభివృద్ధి కోసం కృషి చేస్తుందని, మీరంతా ఆశించిన విధంగా మన ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని, రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీలో చేరిన వారిలో టీడీపీకి చెందిన మాజీ కౌన్సిలర్‌లు వోలేటి గోవింద, పాత గౌరీశంకర్, యు.శంకర్రావు, అప్పన, బీజేపీ నాయకుడు పవన్‌లు ఉన్నారు. కార్యక్రమంలో మున్సిపల చైర్పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్‌చైర్‌పర్సన్ కొండపల్లి రుక్మిణి, వైస్ చైర్మన్ యిండుపూరు గున్నేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మంత్రి రవికుమార్, స్థానిక కౌన్సిలర్‌లు జయంతి, మేరువ వెంకటరావు, నాయకులు ఆనంద్, గోగు గాయత్రి, మజ్జి పారినాయుడు, పోల సత్యనారాయణ, జేసీఎస్ కన్వీనర్ గొర్లి మాధవరావు, శ్రీనివాసరావు, సదానందం, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పార్వతీపురంటౌన్: వైఎస్సార్‌సీపీలో చేరిన వారిని ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

జగనన్నను దీవించండి

సీతానగరం: రాష్ట్రంలో రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేసే నాయకుడు సీఎం జగన్‌మోహన్ రెడ్డి అని, ఆయనను రెండో పర్యాయం దీవించి సీఎంగా చేయాలని ఎమ్మెల్యే జోగారావు కోరారు. ఈ మేరకు సీతానగరం మండలంలోని అంటిపేటలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను జగనన్న అందచేశారని, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలను అందించే దిశగా ఆయన అడుగులు వేసేందుకు ప్రజలు సహకరించి రెండో పర్యాయం ఆయనను సీఎంగా చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రజలంతా మే 13న జరగనున్న సాధారణ ఎన్నికలల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి దీవించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ జి.తిరుపతిరావు, ఎంపీటీసీ ఎస్.నిర్మల, డీసీసీబీ డైరెక్టర్ ఎ.కృష్ణంనాయుడు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.తిరుపతిరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు వి.దానబాబు, అప్పలనాయుడు, శంకరరావు, అప్పయ్యమ్మ, ఎస్.మహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

రాయిగుడ్డివలసలో అభివృద్ధి జోరు..

- కోట్లాది రూపాయలతో పనులు
- మంత్రి పీడిక రాజన్నదొరకు ధన్యవాదాలు తెలియజేస్తున్న గ్రామస్తులు



నాడు - నేడు ద్వారా అభివృద్ధి చేసిన సరాయివలస గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల

పాచిపెంట: గిరి శిఖర ప్రాంతమైన మండలంలోని రాయిగుడ్డివలస పంచాయతీలో అభివృద్ధి వెలుగులు కనిపిస్తున్నాయి. మునుపెన్నడూ లేనివిధంగా కోట్లాది రుపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడంతో స్థానిక ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొరకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం హయాంలో సుమారు 10 కోట్ల 69 లక్షల రుపాయలను వివిధ సంక్షేమ పథకాల రూపంలో లబ్ధిదారులకు బ్యాంక్ ఖాతాలకు జమ చేశారు. అలాగే కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టారు. పంచాయతీ పరిధి నంద, భీమన్నదొరవలస, కొండతాడూరు, కొత్తవలస, రాయిగుడ్డివలస గ్రామాల్లో 40 లక్షల రుపాయలతో సీసీ రోడ్లు.. గడపగడపకు మన ప్రభుత్వం నిధులు 10 లక్షల రుపాయలతో తాగునీటి సదుపాయం కల్పించారు. అలాగే నాడు – నేడు నిధులు సుమారు 20 లక్షల రుపాయలతో సరాయివలస గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో అభివృద్ధి పనులు చేపట్టారు. రాయిగుడ్డివలస నుంచి భీమన్నదొరవలసకు సుమారు 80 లక్షల రుపాయలతో బీటీ రోడ్డు నిర్మాణానికి ఉపముఖ్యమంత్రి రాజన్నదొర శంకుస్థాపన చేయగా పనులు చురుగ్గా జరుగుతున్నాయి. అలాగే మాతుమూరు బీటీ రోడ్డు నుంచి కొండతాడూరు వరకు సుమారు కోటి రుపాయలతో (ఐటీడీఏ నిధులు) బీటీ రోడ్డు నిర్మాణానికి ఉపముఖ్యమంత్రి రాజన్నదొర శంకుస్థాపన చేయగా పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఇవే కాకుండా పంచాయతిలో లక్షలాది రుపాయలతో సచివాలయం, రైతుభరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్, తదితర ప్రభుత్వ భవన నిర్మాణాలు చేపట్టారు.



రాయిగుడ్డివలసలోని సీసీ రోడ్డు



రాయిగుడ్డివలసలో నిర్మించిన రక్షిత మంచినీటి ట్యాంక్



రాయిగుడ్డివలస నుంచి భీమన్నదొరవలస వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర (ఫైల్)

ప్రకృతి సాగు విధానం ప్రోత్సహించేలా..

గరుగుబిల్లి: ప్రకృతి వ్యవసాయ విధానాన్ని ప్రోత్సహించేందుకు జట్టు సంస్థ చర్యలు చేపట్టినట్లు ట్రస్టీ డి.పారినాయుడు తెలిపారు. మండలంలోని తోటపల్లి ప్రకృతి అతిథిదేవోభవ ప్రాంగణంలో ఆదివారం రచయితలతో వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రకృతి వ్యవసాయ విధానం ఆవశ్యకతను విద్యార్థులు తెలుసుకునేలా అభినయ గీతాలను రూపొందించినట్లు చెప్పారు. విద్యార్థులు ఆలపించిన గీతాలను రికార్డు చేసి గ్రామాల్లో రైతులకు వాటిని వినిపించడం ద్వారా ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కన్సల్టెంట్ టి.శివాజీ, పి.రవీంద్రనాద్, పార్వతీపురం కేపీఎం పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

సాయుధ బలగాల కవాతు

భామిని: మండలంలోని కొరమ, కీసర, కోసలి గ్రామాల్లో ఆదివారం సాయుధ బలగాలు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. బత్తిలి ఎస్సై చిట్టిపోలు ప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామాల్లో కవాతు నిర్వహించి ఓటు హక్కు వివనియోగంపై ప్రజలను చైతన్యం చేశారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ప్రశాంత ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.